


సూర్య నేటి దినపత్రిక
www.suryaa.com

# నిజామాబాద్ కామారెడ్డి



మంగళవారం 3 జూన్ 2025 6 పేజీలు

భూభారతి రైతులకు వరం లాంటిది

# అది కాంగ్రెస్‌తోనే సాధ్యం

- సులభతర భూ లావాదేవీలు
- మహిళా సంఘాలకు మహర్దశ
- 60 వేల ఉద్యోగ భర్తీ
- ప్రైవేట్ లో లక్ష మందికి ఉపాధి
- కామారెడ్డి కలెక్టరేట్‌లో 11వ తెలంగాణ అవతరణ దినోత్సవం
- జాతీయ జెండా ఆవిష్కరణ టూరిజం డెవలప్మెంట్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి



2లో

సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి



ఉమ్మడి జిల్లాలో ఘనంగా

# రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

**సూర్య - మోపాల్**

ఉమ్మడి జిల్లాలో రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. నిజామాబాద్ పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో నిర్వహించిన వేడుకలకు రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ చెర్మెన్  ఈరవత్రి అనిల్, ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కామారెడ్డి లో నిర్వహించిన కార్యక్రమానికి తెలంగాణ డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మెన్ పటేల్ రమేష్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. తెలంగాణ అమరవీరుల స్తూపం వద్ద నివాళులులర్పించారు. నిజామాబాద్ కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంత్, సీపీ సాయి చైతన్య, కామారెడ్డి కలెక్టర్ఆశిష్ సంఘ్వాన్,



ఎస్పీ రాజేష్,చంద్రం,స్తూపం వద్ద నివాళులు అర్పించారు.నంగా నిర్వహించారు. నిజామాబాద్ పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో నిర్వహించిన వేడుకలకు రాష్ట్ర ఖనిజాభివృద్ధి (మిగతా 2లో)



ఉద్యమకారుల

# త్యాగ ఫలితమే తెలంగాణ

- బాన్సువాడ ఎమ్మెల్యే పోచారంశ్రీనివాస్ రెడ్డి



**సూర్య -బాన్సువాడరూరల్**

రాజకీయ పార్టీల సహకరించడం, ఉద్యోగస్తులు, సకల జనుల సమ్మె, వేలాది మంది ఉద్యమకారుల త్యాగ ఫలితంతో తెలంగాణ సిద్ధించిందని రాష్ట్ర వ్యవసాయ సలహాదారులు బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకుని సోమవారం బాన్సువాడ పట్టణం లోని తన నివాసం ఎంఎల్ఏక్యాంప్ కార్యాలయంలో ఆయన జాతీయ జెండాను ఎగరవేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమం రెండు దఫాలుగా జరిగిందన్నారు. మొదట నా విద్యార్థి దశలో 1969 చెన్నారెడ్డి నాయ కత్వంలో జరిగిందని, మరొక ఉద్యమం కే.సి.ఆర్ నాయకత్వంలో 2001నుంచి జరిగినప్పటికీ, అనేకమంది అమర్ వీరులు,ఉద్యోగస్తుల, సకలజనుల సమ్మె, వేలాది మంది ఉద్యమ కారులు ఉద్యమించడం, రాజకీయ పార్టీలన్ని కూడా సహకరించడంతో, 2014 జూన్ 2న తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందన్నారు. రాష్ట్రం ఆవిర్భవించి 11 వసంతాలు పూర్తి (మిగతా 2లో)

# సొంతింటి కల నిర్మాణమే ప్రభుత్వ లక్ష్యం

**సూర్య రెంజల్**

గ్రామాలలోని పేదల సొంతింటి కలను నిజము చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ యొక్క లక్ష్యమని మాజీ ఎంపీపీ, మండల కాంగ్రెస్ అధ్యక్షులు మోబిన్ ఖాన్ అన్నారు. సోమవారం మండల కేంద్రంతో పాటు, నీలా, తాడి బిలోలి గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం లో భాగంగా లబ్ధిదారులకు మంజూరైనటువంటి ఇంటిని నిర్మాణం(మిగతా 2లో)



సూర్య దినపత్రికకు 19వ వార్షికోత్సవ శుభాకాంక్షలు



నిజాలను నిర్భయంగా ప్రచురిస్తూ.. తనకంటూ ప్రత్యేక స్థానాన్ని పొంది ప్రజాదరణ పొందుతున్న నేటి దినపత్రిక సూర్యకు
19వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
సూర్య
www.suryaa.com
గూడ రమేష్
పంచాయతీ కార్యదర్శి బీబీపేట గ్రామపంచాయితీ, మండలం బీబీపేట

# భూభారతి రైతులకు వరం లాంటిది అది కాంగ్రెస్ తోనే సాధ్యం

**సూర్యకామారెడ్డి జిల్లా ప్రతినిధి**



తెలంగాణ రాష్ట్రం రూపురేఖలు మార్చే బృహత్తర ప్లాన్ తో రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకెళుతుందని రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి చెప్పారు. సోమవారం కామారెడ్డి కలెక్టరేట్ లో 11 వ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం లో పాల్గొని జాతీయ జెండా ఆవిష్కరించి పోలీసు వందనం స్వీకరించారు. దేశానికి తెలంగాణ రాష్ట్రం దిక్సూచిగా ఉందన్నారు. పేదల సంక్షేమం పారదర్శక సుపరిపాలనతో మహిళ మణులకు మహర్దశ కల్పించే పథకాలతో తెలంగాణ రాష్ట్రం దూసుకుపోతుందన్నారు. 16 నెలలలోనే 60 వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేశామని ప్రైవేటు రంగంలో ఒక లక్ష ఉద్యోగాల ఉపాధి కల్పన చేపట్టమన్నారు. ఇందిరమ్మ ఇల్లు యువతకు ఉపాధి లక్ష్యంతో సుపరిపాలనతో కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తు ఒదన్నారు. మహిళా సంఘాల పురోభివృద్ధికి వేల కోట్లు కేటాయించామన్నారు. 25 లక్షల మంది రైతులకు 20 వేల కోట్లతో పంట రుణమాఫీ చేశామని, వరి పంట ఉత్పత్తిలో దేశంలోని నెంబర్ వన్ రాష్ట్రంగా నిలిచిందన్నారు. రికార్డు స్థాయిలో వడ్లు కొనుగోలు చేశామని రైతులకు వడ్ల డబ్బులు రెండు రోజుల జమ చేసమని అకాల వర్షాలతో నష్టపోయిన రైతులకు ఎకరా పదివేల ఆర్థిక సాయం చేశామని టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ రమేష్ రెడ్డి చెప్పారు. ఈ నెలలో రేషన్ కార్డుదారులకు మూడు నెలల కోట సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామన్నారు. 2.9 లక్షల కోట్ల మెట్రిక్ టన్నుల వరి పంటతో తెలంగాణ రైతులు దేశానికి ఆదర్శంగా నిలిచారన్నారు. నిరుద్యోగులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం భారీ పథకాలు చేపడుతుందన్నారు. సామాజిక న్యాయంతో దేశంలోనే ఆదర్శంగా నిలిచామన్నారు. బీసీల కుల గణన చేపట్టి విద్యా ఉద్యోగ రాజకీయ రంగాలలో 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని కాంగ్రెస్ సర్కార్ నిర్ణయించిందన్నారు. రాష్ట్రం ట్రిలియన్ డాలర్ల ఆర్థిక రాష్ట్రంగా ముందుకు సాగుతుందన్నారు. 25 వేల కోట్లతో 58 యంగ్ ఇండియా సమగ్ర మోడల్ స్కూల్ నిర్మిస్తున్నామని, ప్రగతి కోసం విద్యా మిషన్ కమిషన్ ఏర్పాటు చేశామని, గిరిజనులకు ఇందిరా సౌర గిరిజ నేస్తం, చెంచులకు 10 వేల పక్క గృహాలు, 30 వేల ఎకరాలలో ఫీచర్స్ సిటీ నగర నిర్మాణం చేపడుతున్నామన్నారు. ఔటర్ రింగ్ రోడ్డుబి రీజినల్ రింగ్ రోడ్ల మధ్య అర్బన్ తెలంగాణ నిర్మాణానికి కాంగ్రెస్ సర్కారు కృషి చేస్తుందన్నారు. ప్రపంచ సుందరి పోటీలతో విశ్వవ్యాప్తంగా తెలంగాణ పేరు కీర్తి లభించిందన్నారు. 149 కోట్ల రూపాయలతో పట్టణాలు, 170 కోట్ల రూపాయలతో గ్రామీణ ప్రాంతాలలో కొత్త వ్యాపార సంస్థలు ఏర్పాటు చేశామన్నారు. 500 కోట్ల రూపాయలతో 71 వేల మంది రైతులకు కామారెడ్డి జిల్లాలో వడ్ల డబ్బులు జమ చేశామని 446 సెంటర్లలో వడ్లు కొనుగోలు చేశామన్నారు. అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటలను ప్రభుత్వం కొనుగోలు చేసిందన్నారు. కామారెడ్డి జిల్లాలో 739 కోట్ల రూపాయలతో రైతులకు పంట రుణమాఫీ పూర్తి చేసామని జిల్లాలో చనిపోయిన వెయ్యి మంది రైతులకు 34 కోట్ల రూపాయలు రైతు బీమా చేశామన్నారు. 216 కోట్ల రూపాయలు పంట పెట్టుబడులకు రైతులకు అందించామన్నారు. భూభారతి చట్టం తో చారిత్రక సంస్కరణలు చేపట్టి ధరణిని రద్దుచేసి నేటి నుండి భూభారతి 2025 కొత్త చట్టం తీసుకొస్తున్నామని రైతుల భూముల సమస్యలకు శాశ్వత పరిష్కారం, భూ లావాదేవీలు సులభతరం చేస్తున్నామన్నారు. కొత్త చట్టంతో సక్రమ భూ రికార్డుల వ్యవస్థ ఏర్పాటు చేశామని జిల్లాలో లింగంపేట మండలం ఏర్పాటుచేసి 4 వేల దరఖాస్తులు తీసుకొని గ్రామంలో పర్యటించి భూ వివాద రహిత మండలంగా లింగంపేట ను ఏర్పాటు చేశామన్నారుఆరోగ్య శ్రీ పథకంలో 10 లక్షల వరకు ఉచితంగా వైద్య సేవలు అందించేల చర్యలు తీసుకుంటున్నామని, 400 కోట్ల రూపాయలతో జుక్కల్, ఎల్లారెడ్డి నియోజకవర్గాలలో యంగ్ ఇండియా ఆశ్రమ పాఠశాలలు మంజూరు చేసి పనులు ప్రారంభించామన్నారు. ప్రభుత్వ హాస్టల్లో 40% డైట్ చార్జీలు 200% కాస్మోటిక్ చార్జీలు పెంచి విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ , అడిషనల్ కలెక్టర్ విక్టర్, ఎస్పీ రాజేష్ చంద్ర, ఎఎస్పీ చైతన్య రెడ్డి, జిల్లా పరిషత్ సీఈఓ చందర్, ఆర్డిఓ వీణ, గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రకాంత్ రెడ్డి, జిల్లా అటవీ శాఖ అధికారి నికిత, జిల్లా రవాణాశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా అధికారులు, ఉద్యోగులు సిబ్బంది పాల్గొన్నారు.

## జాతీయ జెండాను ఆవిష్కరించిన ఎమ్మార్వో

**సూర్య రాజంపేట**



రాష్ట్ర ఆవిర్భవ దినోత్సవాన్ని పురస్కరించుకొని రాజంపేట తహశీల్దార్ జానకి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ప్రత్యేక తెలంగాణ సాధనలో ప్రాణత్యాగాలు చేసిన అమరవీరుల బలిదానాన్ని స్మరించుకుంటూ పుష్పాంజలి అర్పించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఎన్నో సంవత్సరాల పాటు జరిగిన ఉద్యమం, ప్రజల అనేక త్యాగాల ఫలితంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని పేర్కొన్నారు. అమరవీరుల త్యాగాలను తరాలు గుర్తుంచుకోవాల్సిన అవసరం ఉందని, వారి ఆశయాలను సాకారం చేయడమే మన నిజమైన గౌరవప్రదమైన కర్తవ్యమని తెలిపారు. ప్రతి ఒక్కరూ రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములవ్వాలని పిలుపునిచ్చారు.

## బ్రాహ్మణపల్లి లో ఘనంగా బోనాల ఉత్సవాలు

**సూర్య నిజాంసాగర్**



మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో ఆదివారం రాత్రి బోనాల పండుగ ఉత్సవాలు ఘనంగా జరిగాయి.గ్రామంలోని మహిళలు బోనాలను తల పై ఎత్తుకొని గ్రామ దేవతల ఆలయాల వద్దకు వెళ్లి భక్తి శ్రద్ధలతో గ్రామదేవతలకు బోనాలు సమర్పించుకున్నారు.ఈ ఉత్సవాల్లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున్ పాల్గొని బోనం ఎత్తుకుని గ్రామ దేవతలకు సమర్పించుకున్నారు.ఆలయాల వద్ద ఆయనప్రత్యేక పూజలు చేశారు.బోనాల పండగ సందర్భంగా గ్రామంలో ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది. సంప్రదాయ మేళతాళాలు, కోలాటాల మధ్య మహిళలు రంగురంగుల దుస్తుల్లో అమ్మవారికి బోనాలు సమర్పించుకున్నారు. ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ఆలయాల వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, గ్రామస్తులు,నాయకులు,యువత,మహిళలు, పాల్గొన్నారు.

## మండల వ్యాప్తంగా తెలంగాణ ఆవిర్భావ వేడుకలు

**సూర్య- నవీపేట్**



తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 11 సంవత్సరాలు దాటి 12 సంవత్సరాల్లోకి అడుగుతున్న సందర్భంగా మండల వ్యాప్తంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో వెంకటరమణ, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో నాగనాథ్ తో పాటు వివిధ ప్రభుత్వ కార్యాలయాలలో అధికారులతో పాటు రాజకీయ నాయకులు జాతీయ జెండాను ఎగురవేసి తెలంగాణ విశిష్టతను వివరించారు. అలాగే గ్రామపంచాయతీ కార్యాలయాల్లో పంచాయతీ కార్యదర్శులు జండా ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాహాసిల్దార్ రంజిత్ కుమార్, రెవిన్యూ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, ఏపిఎం భూమేశ్వర్ గౌడ్ పాల్గొన్నారు.

## పాఠ్య పుస్తకాలు పంపిణీ చేసిన ఎంఈఓ

**సూర్య నిజాంసాగర్**



మండల విద్యా వనరుల కేంద్రంలో 2025- 26 విద్యా సంవత్సరానికి గాను సోమవారం నాడు పాఠ్యపుస్తకాలను మండల విద్యాశాఖ అధికారి వై.తిరుపతిరెడ్డి పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఈ విద్యా సంవత్సరంలో పాఠశాలల ప్రారంభానికి ముందుగానే పాఠ్యపుస్త కాలను పాఠశాలలకు చేరవేయాలని ఉద్దేశంతో ముందుగానే పాఠ్య పుస్తకాలను పంపిణీ చేయడం జరిగింది అన్నారు.విద్యార్థులకు రెండు జతల యూనిఫామ్ లను కూడా పంపించడం జరుగుతుందన్నారు.యూనిఫారాలు ఇప్పటివరకు 80% కుట్టడం పూర్తయిందని ఆయన తెలిపారు. మండలానికి మొదటి పార్ట్ పాఠ్యపుస్తకాలు 86% రావడం జరిగిందని ఆయన తెలిపారు.పాఠశాలకు లైబ్రరీ పుస్తకాలను కూడా ప్రభుత్వం పంపించేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో అచ్చంపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటరామిరెడ్డి. నిజాంసాగర్ ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశం, లతోపాటు వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, సి ఆర్ పి బి. శ్రీధర్ కుమార్, ఎం.వరలక్ష్మి, పి.నర్సింలు,ఎం ఐ ఎస్ కోఆర్డినేటర్ రాజు, కంప్యూటర్ ఆపరేటర్ అనిల్, ఐఇఆర్పిలు గైని చిన్న సాయిలు, సునీల్ కుమార్, మెసెంజర్ పంచాక్షరి తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి జిల్లాలో ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

(మొదటి పేజి తరువాయి)

సంస్థ చెర్మెన్ ఈరవత్రి అనిల్,ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కామారెడ్డి లో నిర్వహించిన కార్యక్రమానికి తెలంగాణ డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మెన్ పటేల్ రమేష్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. తెలంగాణ అమరవీరుల స్తూపం వద్ద నివాళులులర్పించారు. నిజామాబాద్ కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంత్, సీపీ సాయి చైతన్య, కామారెడ్డి కలెక్టర్ఆశిష్ సంఘ్వాన్, ఎస్పీ రాజేష్,చంద్రం,స్తూపం వద్ద నివాళులు అర్పించారు.

## ఉద్యమకారుల త్యాగ ఫలితమే తెలంగాణ.

(మొదటి పేజి తరువాయి)

చేసుకుని 12వ వసంతంలో అడుగుపెడుతున్నామని, ఈ సందర్భంగా తెలంగాణ ప్రజలందరికీ, దేశ విదేశాల్లో ఉన్నటువంటి మన తెలంగాణ సహోదరులు అందరికీ హృదయపూర్వక అభినందనలు, శుభాకాంక్షలు అన్నారు. పార్టీలు మారుతుంటాయి,వ్యక్తులు మారుతుంటారు, తెలంగాణ భవిష్యత్తును తీర్చి దిద్దడానికి చిత్తశుద్ధితో పనిచేయాలని,అప్పుడే నిజమైన పలితాలు ప్రజలకు అందుతాయన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీష్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజ్, సబ్ కలెక్టర్ కిరణ్మయి, డిఎస్పీ విఠల్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, నాయకులు, పాల్గొన్నారు.

## సొంతింటి కల నిర్మాణమే ప్రభుత్వ లక్ష్యం

(మొదటి పేజి తరువాయి)

చేసుకునేందుకు భూమి పూజ కార్యక్రమాన్ని చేపట్టారు. గ్రామీణ ప్రాంతాలలోని నిరుపేదల సొంతింటి కల నిర్మాణం చేయడం కొరకే కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లను నిరుపేదలకు మంజూరు చేయటం జరిగిందని వారన్నారు.మంజూరైనటువంటి ఇందిరమ్మ ఇండ్లను నిర్మాణం చేపట్టుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటేష్ జాదవ్, ఎంపీఓ రఫీ హైమత్, గ్రామ కార్యదర్శులు రాజేందర్రావు, సాయిలు, రాఘవేందర్, కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షుడు సాయ రెడ్డి, కాంగ్రెస్ యూత్ డివిజన్ అధ్యక్షులు, మండల అధ్యక్షులు కార్తిక్ యాదవ్, గైని కిరణ్, కిషన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎంఎల్ రాజు, మాజీ సర్పంచ్ జావిదోద్దీన్, ఏఎంసి ఉపాధ్యక్షుడు ధనుంజయ్, కాంగ్రెస్ సీనియర్ జిల్లా నాయకులు సాయిబాబా గౌడ్, గంగా కృష్ణ, కాంగ్రెస్ నాయకులు సాయిలు, శ్రీనివాస్, లక్ష్మణ్, పోచయ్య, వెంకట్, అనిల్, సాయ గౌడ్, కుదూస్, సద్దాం, నాయకులు కార్యకర్తలు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పోలీస్ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జూన్ 2, 2025న ఎస్పీ క్యాంప్ కార్యాలయము మరియు జిల్లా పోలీస్ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ యం.రాజేష్ చంద్ర జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి ప్రజల రక్షణ మరియు శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసుల కృషి ప్రశంసనీయమైనదిఅని అన్నారు. పోలీస్ సిబ్బంది నిష్టతో, క్రమశిక్షణతో సేవలందించాలి," అని పేర్కొన్నారు. "తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం ప్రతి ఒక్కరికీ గర్వకారణం. సమాజములో శాంతి భద్రతలను కాపాడుకుంటూ, ప్రతీ పోలీసు అధికారి క్రమశిక్షణతో సేవలందిస్తూ జిల్లా పోలీస్ శాఖ ముందుకు వెళ్ళాలి అని," అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఎస్పీ చైతన్య రెడ్డి, ఏఆర్ డిఎస్పీ యాకుబ్ రెడ్డి, సి.ఐ లు, ఆర్ఐలు, ఎస్.ఐ లు, ఎస్సైలు, డిపిఓ సిబ్బంది మరియు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సరఫరాలో అంతరాయం

**సూర్య బాల్కొండ:**



బాల్కొండ సబ్ స్టేషన్ పరిధిలోని ఏజీఎల్ పీడర్లకు రెండు రోజులపాటు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ట్రాన్స్కో ఏఈ కిషన్ తెలిపారు. బాల్కొండ 33/11 కె.వి సబ్ స్టేషన్లో మరమ్మతుల నేపథ్యంలో బాల్కొండ, కిసాన్ నగర్ గ్రామాలలో మంగళవారం, బుధవారం రెండు రోజులపాటు వ్యవసాయ ఫిడర్లకు ఉదయం 8 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ తెలిపారు. ఈ సందర్భంగా వినియోగదారులు, రైతులు సహకరించాలని ఆయన కోరారు.

# యువత రాజకీయాల్లోకి రావాలి

**- సబ్బిడి రమేష్**

**సూర్య- బాన్సువాడ**



యువత రాజకీయాల్లోకి వచ్చినప్పుడే, అవినీతి పరుల రాజకీయ నాయకులను ప్రశ్నించే వీలుంటుందనివిద్యావేత్త,యువ నాయకులు సబ్బిడిరమేష్ అన్నారు. గ్రామాన్ని అభివృద్ధిపథం లోకితీసుకె ళ్లాలనే ప్రధానలక్ష్యంతోరాజకీయాల్లోకి అడుగు పెడు తున్నానుఅన్నారు. బాన్సువాడ నియోజక వర్గం నస్రుల్లాబాద్ మండలంమిర్జాపూర్ గ్రామం కు చెందిన ఉన్నత విద్యావంతుడు సబ్బిడి రమేష్ గ్రామ సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేయడానికి ఉత్సాహం చూపుతున్నారు. సోమవారంమిర్జాపూర్ గ్రామములోనీ మున్నూరు కాపుసంఘంలో సర్పంచ్ ఎన్నికలకు సంబంధించిన మేనిఫెస్టో, కరపత్రాలను ఆయన విడుదలచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామం ప్రగతి పథంలో నడవాలంటే గ్రామంలో ఓటర్ల యొక్క పాత్ర కీలకం అన్నారు. ప్రతి ఓటరు నాయకుడేనని విచక్షణతో ఆలోచించి, పోటీ పడుతున్న వారిని గురించి క్షుణంగా తెలుసుకుని వారికి ఓటు వేసినప్పుడే గ్రామాలు అభివృద్ధిపథంలోకి దూసుకుపోతాయిఅన్నారు. గ్రామంలోఎవరుసర్పంచ్ పోటీ చేయాలనుకున్న తాను మేనిఫెస్టోలో పొందుపరిచిన అంశాలు పరిగణలోకి తీసుకుంటే ఆవ్యక్తికి తన మద్దతుపూర్తిగాఉంటుందనిఅన్నారు, ప్రజల పైసలను ప్రభుత్వం ప్రజల కోసం ఖర్చు పెడుతుందన్నారు. గ్రామ ప్రజలకు మందు డబ్బులు కావాలా మేనిఫెస్టోలో ఉన్న గ్రామ అభివృద్ధి కావాలా అనేది గ్రామ ప్రజలే నిర్ణయించుకోవాలన్నారు. నాయకుడు అంటే ప్రభుత్వానికి ప్రజలకు వారధి అన్నారు. రాజకీయ రంగస్థలం లో రాజకీయం లేకుండాఏంచేయలేం కాబట్టి యువకులురాజకీయాల్లో పాల్గొని గ్రామ అభివృద్ధికి తోడ్పడాలన్నారు. ఇంజనీర్, డాక్టర్, టీచర్, ప్రభుత్వ ఉద్యోగులను శాసిస్తుంది రాజకీయ నాయకులే అన్నారు. ఏకగ్రీవఎన్నికలు గ్రామంలో నిర్వహించకుండా ప్రజలను చైతన్యపరిచేలా యువకులుఅవగాహన కల్పించాలని సూచించారు. ఈ సమావేశంలో గ్రామప్రజలు,యువకులు,తదితరులు పాల్గొన్నారు.

### తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ రోజు

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ అందజేత

**సూర్య రాజంపేట**



తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని రాజంపేట మండల కేంద్రంలో జాతీయ జెండా మండల అధ్యక్షుడు యాదవ రెడ్డి ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్ నుండి 22,000 రూపాయల చెక్కును లబ్ధిదారు ఎల్కంటి కవితకు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు చేసిన త్యాగాలను స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజంపేట కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు జూకంటి సుధాకర్ రెడ్డి, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు బెస్త చంద్రం, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కె. వీరన్న, ఎన్ఎస్యుఐ మండల అధ్యక్షుడు జమీల్, కిసాన్ సెల్ గ్రామ అధ్యక్షుడు అందాల సురేష్, ఎస్సీ సెల్ గ్రామ అధ్యక్షుడు దొబ్బల ప్రవీణ్, మైనారిటీ నాయకుడు షాదుల్, సొసైటీ డైరెక్టర్. శ్రీరామ్ సురేష్, ఇందిరమ్మ ఇండ్ల డైరెక్టర్ దొబ్బల దుర్గం, గ్రామ ఉపాధ్యక్షులు బోయిని నర్సింలు, మైనారిటీ అధ్యక్షుడు ముస్తాక్ అలీ పాల్గొన్నారు.

### మండలంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం

**సూర్య-బాన్సువాడ**



తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు బాన్సువాడ మండలంలో సోమవారం ఘనంగా జరుపుకున్నారు. ప్రభుత్వ కార్యాలయాలు, ప్రైవేట్ సంస్థలు, గ్రామపంచాయతీలు, పాఠశాలలో వేడుకలు నిర్వహించారు. మండలంలోని కోనాపూర్ గ్రామములో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సంబరాలు జరుపుకున్నారు. అంగన్వాడీ సెంటర్,ఎంపీస్ పాఠశాల నందు జాతీయ జెండా ఎగరవేశారు. కార్యక్రమంలో కోనాపూర్ మాజీ గ్రామ సర్పంచ్ వెంకటరమణరావు దేశ్ముకు,అంగన్వాడీ టీచర్ రాణి.ఎంపీస్పాఠశాలటీచర్స్.రాధ,గంగామణి, సునీత, గ్రామ నాయకులు.సోమప్ప. లతీఫ్ గంగాధర్ గౌడ్,శంకర్, గంగారాం, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు


**సూర్య బీబీపేట్**



బీబీపేట్ మండలం లోని అన్ని గ్రామాలలో తెలంగాణ రాష్ట్రం అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం మండలంలోని అన్ని పాఠశాలలు,పార్టీ కార్యాలయాల వద్ద,మరియు ప్రభుత్వ కార్యాలయాల వద్ద ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మండలంలో ఘనంగా జరిగాయి.జాతీయ త్రివర్ణ పతాకాన్ని,అధికారులు,నాయకులు ఎగరావేసి జాతీయ గీతాన్ని పడటం జరిగింది.ఈకార్యక్రమంలో అధికారులు, నాయకులు,ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా రాష్ట్ర అవతరణ వేడుకలు

**సూర్య- బిక్కనూర్**



రాష్ట్ర అవతరణ వేడుకలు సోమవారం మండలంలోని అన్ని గ్రామాలలో ఘన ంగా నిర్వహించారు. మండల కేంద్రం లోని స్థానిక ఎమ్మార్వో కార్యాలయంలో ఎమ్మార్వో సునీత జాతీయ జెండాను ఎగరవేశారు. గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో గ్రామ ప్రత్యేక అధికారి, ఎంపీడీవో రాజ్ కిరణ్ రెడ్డి, ప్రభుత్వ ఆసుపత్రిలో మండల వైద్యురాలు హేమిమా, పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్సై ఆంజనేయులు, పశు వైద్య ఆస్పత్రి వద్ద డాక్టర్ దేవేందర్, విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద ఏ.ఈ సంకీర్త్, మార్కెట్ కమిటీ కార్యాలయం వద్ద మార్కెట్ కమిటీ చైర్మన్ పాత రాజు, బిక్కనూర్ సొసైటీ వద్ద సొసైటీ చైర్మన్ గంగల భూమయ్య, పెద్ద మల్లారెడ్డి సొసైటీ వద్ద సొసైటీ చైర్మన్ రాజా గౌడ్, గ్రామపంచాయతీ వద్ద కార్యదర్శి లక్ష్మి, అంతంపల్లి సొసైటీ వద్ద సొసైటీ చైర్మన్ వెంకట్ రెడ్డి, బస్వాపూర్ గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద గ్రామ పంచాయతీ కార్యదర్శి దయాకర్ రెడ్డి, మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో ఆయా శాఖల అధికారులు, బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ వద్ద ఇంచార్జ్ మండల పార్టీ అధ్యక్షుడు అత్తిలి శ్రీనివాస్, బిజెపి పార్టీ ఆధ్వర్యంలో స్థానిక సినిమా టాకీస్ చౌరస్తా వద్ద పార్టీ మండల అధ్యక్షుడు ఉప్పరి రమేష్ జాతీయ జెండాలను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, అఖిలపక్ష నాయకులు, యువజన సంఘాల నాయకులు, ఆయా గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నవారు

### ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**సూర్య నిజాంసాగర్**




ఉమ్మడి నిజాంసాగర్ మండలంలో సోమవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. నిజాంసాగర్ తహసిల్దార్ కార్యాలయం వద్ద తహసిల్దార్ బిక్షపతి,మహమ్మద్ నగర్ తహసిల్దార్ కార్యాలయం వద్ద తహసిల్దార్ సవాయిసింగ్ లు జాతీయ జెండాలను ఎగురవేశారు.ప్రభుత్వ కార్యాలయాల వద్ద ఆయా శాఖల అధికారులు,ఆయా రాజకీయ పార్టీల జెండాల వద్ద పార్టీల అధ్యక్షులు, సొసైటీల వద్ద సొసైటీల చైర్మన్లు జాతీయ జెండాలను ఎగురవేశారు. జెండా ఆవిష్కరణ కార్యక్రమం అనంతరం తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తీరును స్మరించుకున్నారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లి కార్జున్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఎందరో విద్యార్థులు, ఉద్యమకారులు,తమ ప్రాణాలను త్యాగం చేశారని,ఎందరో అమరుల త్యాగా ల ఫలితంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని, రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరం కుల మతాలకు అతీతంగా కలసికట్టుగా కృషి చేయాలన్నారు.

## రైతుల భూ సమస్యలకు పరిష్కార మార్గం

**- రేపటి నుంచే బోధన్‌లో గ్రామసభలు**

**సూర్య బోధన్**

రైతులకు ఊరటనిచ్చే కార్యక్రమం బోధన్ మండలంలో ప్రారంభం కానుంది. జూన్ 3 నుండి భూభారతి ఆధ్వర్యంలో రైతు గ్రామసభలు నిర్వహించనున్నట్టు తహసీల్దార్ విఠల్ వెల్లడిరచారు. గ్రామసభల ద్వారా రైతులు తమ భూములకు సంబంధించిన సమస్యలను అధికారులకు ప్రత్యక్షంగా అందజేయవచ్చని, దరఖాస్తుల రూపంలో వివరాలు సమర్పించడానికి వీలుగా ఏర్పాటు చేసిన ఈ సమావేశాల్లో అధికారులు ప్రత్యక్షంగా పాల్గొని సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోనున్నట్టు పేర్కొన్నారు. తహసీల్దార్ విఠల్ తెలిపిన వివరాల ప్రకారం, బోధన్ మండలంలోని వివిధ గ్రామాల్లో ఈ సభలు జరుగనున్నాయి. రైతులు తమ భూముల పత్రాలు, అవసరమైన ధ్రువపత్రాలు తీసుకొని హాజరుకావాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం రైతులకు భూముల విషయంలో ఎదురవుతున్న సమస్యలను వేగంగా, నేరుగా పరిష్కరించడం జరుగుతుంద న్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి. ప్రతీ సమస్యకి పరిష్కారం కచ్చితంగా ఉంటుందని తహసీల్దార్ విఠల్ పేర్కొన్నారు. రైతుల కు ఇది చక్కటి అవకాశం. తమ హక్కుల కోసం, భూముల రక్షణ కోసం గ్రామసభల వైపు అడుగేయాలని పిలుపునిచ్చారు.

## నూతన కోర్సులకు దరఖాస్తుల ఆహ్వానం

**సూర్య రాజంపేట**



రాజంపేట కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయ పాఠశాలలో 2025 -26 విద్యా సంవత్సరం గాను ఇంటర్మీడియట్ అప్ గ్రేడ్ చేయడం జరిగిందని పాఠశాల స్పెషల్ ఆఫీసర్ శ్రీవాణి తెలియజేశారు .ఈ సందర్భంగా మాట్లాడుతూ రాజంపేట మండలంలోని కేజీబీవీ పాఠశాలలో నూతనంగా సంవత్సరం ఇంటర్మీడియట్ లో ఫార్మ టెక్నాలజీ కోర్సులో 40 సీట్లు ఆర్టీ ఫీషియల్ గార్మెంట్ టెక్నాలజీ కోర్సులో 40 సీట్లకు అడ్మిషన్లు తీసుకుంటున్నామని రాజంపేట మండలంలోని పేద విద్యార్థులు తల్లిదండ్రులు లేని విద్యార్థులు ఆసక్తి గలవారు ఈనెల 12వ తేదీ వరకు రాజంపేట కేజీబీవీ పాఠశాల లో దరఖాస్తు చేసుకోవాలని తెలియజేశారు. ఈ సందర్భంగా ఈ సంవత్సరం ఆరవ తరగతి అడ్మిషన్లు కూడా పూర్తి అయినాయని తెలియజేశారు.

## ఇందిరమ్మ ఇండ్ల పనులు ప్రారంభించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున్

**సూర్య నిజాంసాగర్**



మండల కేంద్రంలో సోమవారం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంత రావు నియోజకవర్గం అభివృద్ధి కోసం అర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. నియోజకవర్గంలో అర్హత ఉన్న ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చేందుకు ఎమ్మెల్యే కృషి చేస్తున్నారన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని,పేదలకు సంక్షేమ ఫలాలు ఇంటికి చేరుతాయన్నారు.లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను ఆయన పంపిణీ చేశారు.లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతంగా చేసి త్వరగా ఇండ్ల నిర్మాణం పూర్తి చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు పంచాయతీ కార్యదర్శి భీమ్ రావు, గాండ్ల రమేష్, అనీస్, రాము రాథోడ్, రాములు,జమీల్, కారోబార్ సాయిలు, షాదుల్ లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

### శుభకార్యాల్లోపాల్గొన్న జడ్పీ మాజీ చైర్మన్ దఫెదార్ రాజు

**సూర్య నిజాంసాగర్**



మహమ్మద్ నగర్ మండలంలో సోమవారం జరిగిన పలు శుభకార్యాల్లో ఉమ్మడి నిజమాబాద్ జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ దఫేదార్ రాజు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు గున్కుల్ సొసైటీ చైర్మన్ వాజిద్ అలీ,మోతెరామా గౌడ్, మహేందర్, జక్సాని శ్రీనివాస్,మాలీష్ రాజు, చింతకింది కృష్ణ,రవి,కాశిరాం,లక్ష్మణ్ లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకుపోవాలి

-కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బుర్ర నారగౌడ్

సూర్య,లింగంపేట్

ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకుపోవాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బుర్ర నారగౌడ్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు సూచించారు.ఆయన సోమవారం లింగంపేట్ మండలంలోని శెట్పల్లి సంగారెడ్డి, మాలపాటి,మాలో తాండ,గ్రామల్లో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీల సమావేశం నిర్వహించారు.ఇట్టి సమావేశంలో ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ రావు ఆదేశాను సారం, గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కోరిక మేరకు నూతన కాంగ్రెస్ పార్టీ



గ్రామ కమిటీల అధ్యక్షులను ఎన్నుకోవడం జరిగిందన్నారు.శెట్పల్లి సంగారెడ్డి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా వెంకన్న గారి శ్రీనివాస్ రెడ్డి,మాలపాటి గ్రామం కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడిగా కొమ్ముల సాయిలు,మాలోత్ తాండ గ్రామ కమిటీ అధ్యక్షుడిగా రమావత్ రాజు,లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుక పోవాలన్నారు.ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా కోఆర్డినేటర్ నగేష్,మండుల కోఆర్డినేషన్ కమిటీ సభ్యులు సాయికుమార్, కాంగ్రెస్ నాయకులు మోహిద్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ గోపాల్,మండల నాయకులు సాయిరాం,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## సిసి రోడ్డు పనులను ప్రారంభించిన మార్కెట్ కమిటీ చైర్మన్ మనోజ్ కుమార్

సూర్య నిజాంసాగర్



మండలంలోని వడ్డేపల్లి గ్రామంలో సోమవారం నూతన సీసీ రోడ్డు నిర్మాణ పనులను పిట్లం వ్యవ సాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చీకోటి మనోజ్ కుమార్ కొబ్బరి కాయ కొట్టి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్ఆర్ఇజిఎస్ నిధులు10 లక్షల రూపాయల వ్యయంతో సిసి రోడ్డు నిర్మాణ పనులను చేస్తున్నట్లు ఆయన తెలిపారు. జుక్కల్ నియోజకవర్గం లోని అన్ని గ్రామాల అభివృద్ధి కోసం ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు ప్రత్యేక దృష్టి పెట్టారన్నారు.ఎమ్మెల్యే సహ కారంతో గ్రామాల్లో అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. గ్రామాల్లో అవసరం ఉన్నచోట సిసి రోడ్లు,మురికి కాల్వల నిర్మాణాలు చేస్తామ న్నారు.ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు పిట్లం వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ డి.రాజారాం, ప్రజా పండరి, మాజీ ఉపసర్పంచ్ బొజ్జ అంజయ్య,నరేష్ లతోపాటు తదితరులు పాల్గొన్నారు

## రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

- ఎమ్మార్వో సునీత

సూర్య- బిక్కనూర్



రెవెన్యూ సమస్యల పరిష్కారానికి తన వంతుగా కృషి చేస్తానని ఎమ్మార్వో సునీత చెప్పారు. బదిలీలలో భాగంగా ఎమ్మార్వో గా పనిచేసిన శివప్రసాద్ కామా రెడ్డి ఆర్డిఓ కార్యాలయానికి బదిలీ కాగా, అక్కడ పనిచేస్తున్న సునీత బిక్కనూర్ మండలానికి బదిలీ అయ్యారు. ఈ మేరకు సోమవారం ఎమ్మార్వో కార్యాలయంలో పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానని, మండల ప్రజలు రెవెన్యూ సిబ్బందికి సహకారం అందించాలని సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో గా పదవీ బాధ్యతలు చేపట్టిన సునీతను ఎమ్మార్వో కార్యాలయ సిబ్బంది, అఖిలపక్ష నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాహసిల్దార్ రోజా, రెవెన్యూ ఇన్స్పెక్టర్ బాలయ్య, కార్యాలయ సిబ్బంది అనిల్, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు

## జేఈఈ అడ్వాన్స్‌లో మెరిసిన గిరిజన విద్యార్థులు

సూర్య- బాన్సువాడ



బాన్సువాడ నియోజ కవర్గం నస్రుల్లాబాద్ మండలంలోని సంగె ంతండా నుంచి జేఈఈ అడ్వాన్స్ లో ముగ్గురుగిరిజన విద్యార్థులు మెరి శారు. జరుపుల సుధాకర్ ఎలాంటి కోచింగ్ లేకుండా 177వ ర్యాంక్ సాధించాడు. మాలోత్ రవితేజ 509, నేనవత్ శేఖర్ 736 ర్యాంకులు సాధించి సత్తా చాటారు. సుధాకర్, రవితేజ ఇద్దరు నిజాంసాగర్ జవహర్ నవోదయ విద్యాలయంలో ఇంటర్మీడియట్ చదివారు.సుధాకర్ఎలాంటి కోచింగ్ తీసుకోకుండాఅడ్వాన్స్ అల్ ఇండియాలో 177 వ ర్యాంకులో అర్హత సాధించడం గర్వ కారణమని తండావాసులుహర్షం వ్యక్తంచేశారు.

## యోగపై ప్రజలకు విస్తృత అవగాహన సదస్సులు


సూర్య- బిక్కనూర్



ప్రతిరోజు ప్రతి ఒక్కరూ యోగా చేయడం ద్వారా కలిగే ఆరోగ్య లాభాలను వివరించేందుకు అవ గాహన కల్పిస్తున్నట్లు మండల ఆయుష్ వైద్యుడు వెంకటేశ్వర్లు చెప్పారు. యోగ పై అవగాహన సదస్సులో భాగంగా మండల కేంద్రంలోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిరంలో సోమవారం ఆశా కార్యకర్తలకు, స్థానికులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం లో భాగంగా గత నాలుగు రోజుల నుండి యోగా శిక్షకుల ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు. యోగా వల్ల ఎన్నో దీర్ఘకాలిక వ్యాధులు దూరమవుతాయని చెప్పారు. అవగాహన కార్యక్రమంలో భాగంగా ఆయుష్మాన్ ఆరోగ్య మందిర సమీపంలో ఔషధ మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో యోగ ఇన్స్పెక్టర్ లు ప్రశాంత్, సంధ్యా, ఆయుర్వేద ఆసుపత్రి సిబ్బంది మహమ్మద్ బేగ్, ఆశా కార్యకర్తలు స్థానికులు పాల్గొన్నారు

## వివాహ శుభ కార్యంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

సూర్య- బిక్కనూర్



మండలంలోని తిప్పాపూర్ మాజీ గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు, సీనియర్ బిఆర్ఎస్ పార్టీ నాయకుడు నాగరాజు కుమారుడి వివాహం సోమవారం జరిగింది. ఈ వివాహ శుభకార్యానికి మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే వెంటా తిప్పాపూర్ సింగిల్ విండో సొసైటీ చైర్మన్ ఏనుగు వెంకట్ రెడ్డి, మాజీ చైర్మన్ వంగేటి నర్సారెడ్డి, మాజీ మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు దాయారి సాయిరెడ్డి, గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ధర్మగల రాజయ్య, నాయకులు దుర్గారెడ్డి,అంజా గౌడ్, రమేష్ రెడ్డి,గంపల కమలాకర్, పెద్దమల్లరెడ్డి మాజీ ఎంపీటీసీ కోడూరి సాయి గౌడ్ మండల నాయకులు ఉన్నారు

## ఇందిరమ్మ ఇండ్ల పనులు ప్రారంభించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున్

సూర్య నిజాంసాగర్

మండల కేంద్రంలో సోమవారం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంత రావు నియోజ కవర్గం అభివృద్ధి కోసం ఆర్నిశలు కృషి చేస్తున్నార న్నారు. నియోజ కవర్గం లో అర్హత ఉన్న ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చేందుకు ఎమ్మెల్యే కృషి చేస్తున్నారన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వ మని,పేదలకు సంక్షేమ ఫలాలు ఇంటికి చేరుతాయన్నారు. లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మం జూరు పత్రాలను ఆయన పంపిణీ చేశారు. లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణ పను లను వేగవంతంగా చేసి త్వరగా ఇండ్ల నిర్మాణం పూర్తి చేసుకోవాలని అన్నా రు.

## అమరవీరుల స్థూపానికి నివాళులు

సూర్య -బాన్సువాడ



రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని బాన్సువాడ మండలంలోని కొయ్యగుట్ట వద్దగలఅమరవీరుల స్తూపనికి మలిదశ ఉద్యమకారులు పువ్వుల తోనివాళ్లుఅర్పించి జాతీయజెండా ఎగరవేశారు. ప్రత్యేక తెలంగాణ కోసంఅమరులైన వారిని ఈ సందర్భంగా వారుగుర్తుచేసుకున్నారు. తెలంగాణ కోసం ఉద్యమించిన ఉద్యమకారులకు సముచిత గౌరవం కల్పించాలన్నారు.కార్యక్రమంలో మలిదశ ఉద్యమకారుల జిల్లా అధ్యక్షులుఉడుతగంగాధర్ గుప్తా, మండల ప్రధాన కార్యదర్శి గంజివర్ చందు, దండు విజయ్, భాస్కర్ గౌడ్, పవన్, దత్తు, కృష్ణ, బీంనాయక్ , సాయికుమార్, మారుతీ, మహేష్, గంగారాం, కాల్వ శామ్, యోగి చారి, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్వో బదిలీ

సూర్య, బీబీపేట్



బీబీపేట్ మండల కేంద్రంలో సోమవారం నాడు కామారెడ్డి జిల్లాలో జరిగిన ఎమ్మార్వో బదిలీల్లో భాగంగా బీబీపేట్ లో విధులు నిర్వహిస్తున్న సత్యనారాయణ ను సదాశివనగర్ మండల్ కు బదిలీ చేయగా అక్కడ విధులు నిర్వహిస్తున్న ఎమ్మార్వో గంగసాగర్ ను బీబీపేట్ మండల ఎమ్మార్వో గా బదిలీ చేశారు.

## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

సూర్య మాక్లూర్



తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సోమవారం వేడుక లను మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు.స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మండల ప్రత్యేక అధికారి ముత్తెన్న,తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ఆకుల శేఖర్,విద్యుత్ శాఖ కార్యాలయంలో ఏఈ మిథున్,పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ రాజశేఖర్ తో పాటుగా వివిధ ప్రభుత్వ కార్యాలయాలతో పాటు ప్రైవేట్ పాఠశాలలలో జెండా ఎగురవేసి తెలంగాణ విశిష్టతను వివరించారు.గ్రామాల్లోని పంచాయతీ కార్యాలయాల్లో పంచాయతీ కార్యదర్శులు జెండాను ఎగురవేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మారెడ్డి,డిప్యూటీ తహసీల్దార్ పద్మలత,ఎంపీఓ శ్రీనివాస్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ షఫీ,వివిధ కార్యాలయల సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## భూభారతి అవగాహన సదస్సులు

సూర్య రాజంపేట



రేపటి నుండి భూభారతి అవగాహన సదస్సు 06.06.2025 వరకు రాజంపేట, ఆర్గొండ , గుండారం ,పొందుర్తి, కొండాపూర్ , తలమడ్ల, పెద్దయిపల్లి మరియు సిద్దాపూర్ రెవిన్యూ గ్రామాలలో భూభారతి రెవెన్యూ సదస్సులు నిర్వహించబడును కావున ఎవరికైనా భూ సమస్యలు ఉంటే సంబంధిత డాక్యుమెంట్స్(పాత పాస్ బుక్కు, ఆధార్ కార్డు మరియు రిజిస్టర్ డాక్యుమెంట్ మొదలగునవి )జత చేసి దరఖాస్తు చేసుకోగలరనీ రాజంపేట తహసిల్దార్ జానకి ప్రజలకు తెలియచేయగలరు.

## నూతన కోర్సులకు దరఖాస్తుల ఆహ్వానం

సూర్య రాజంపేట

రాజంపేట కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయ పాఠశాలలో 2025 -26 విద్యా సంవత్సరం గాను ఇంటర్మీడియట్ అప్ గ్రేడ్ చేయడం జరిగిందని పాఠశాల స్పెషల్ ఆఫీసర్ శ్రీవాణి తెలియ జేశారు .ఈ సందర్భంగా మాట్లా డుతూ రాజంపేట మండలంలోని కేజీబీవీ పాఠశాలలో నూతనంగా సంవత్సరం ఇంటర్మీడియట్ లో ఫార్మ టెక్నాలజీ కోర్సులో 40 సీట్లు ఆర్టీ ఫీషియల్ గార్మెంట్ టెక్నాలజీ కోర్సులో 40 సీట్లకు అడ్మిషన్లు తీసుకుంటున్నామని రాజంపేట మండలంలోని పేద విద్యార్థులు తల్లిదండ్రులు లేని విద్యార్థులు ఆసక్తి గలవారు ఈనెల 12వ తేదీ వరకు రాజంపేట కేజీబీవీ పాఠశాల లో దరఖాస్తు చేసుకోవాలని తెలియజేశారు. ఈ సందర్భంగా ఈ సంవత్సరం ఆరవ తరగతి అడ్మిషన్లు కూడా పూర్తి అయినాయని తెలియజేశారు.

# రెవెన్యూ సదస్సులో సమస్యలు పరిష్కరించుకోవాలి..

## - వెంకటరమణ తాహాసిల్దార్

**సూర్య- నవీపేట్:**
తెలంగాణ రాష్ట్రంలో మొత్తం రెవెన్యూ వ్యవస్థను ప్రక్షాళన చేసి భూ పరిపాలన ప్రజల వద్దకే తీసుకు వెళ్లేందుకు రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం నుండి 20 వరకు రెవెన్యూ సదస్సులను ఏర్పాటు చేసిందని తాహాసిల్దార్ వెంకటరమణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ప్రభుత్వ ఆదేశాల మేరకు మండలంలో భూభారతి రెవెన్యూ సదస్సులను నిర్వహించడం జరుగుతుందన్నారు. రెవెన్యూ సదస్సులో ప్రజల నుంచి వ్యవసాయ భూ సంబంధిత సమస్యలపై దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందన్నారు. మండలంలో రెవెన్యూ అధికారులు రెండు బృందాలుగా ఏర్పడి ప్రతి రెవిన్యూ గ్రామంలో రెవెన్యూ సమస్యలున్న భూ యజమానులు నిర్దేశిత అప్లికేషన్ ఫారంలో వివరాలను నమోదు చేసి సంబంధిత పత్రాలతో తాహాసిల్దార్ కార్యాలయంలో అందజేయాలని తెలిపారు. మొదటి రోజు



అనంతగిరి, యంచ. 4న అబ్బాపూర్ (ఏం), నందిగాం, అల్జాపూర్. 5న ధర్మారం, పోతంగల్. 6న అభంగపట్నం, జన్నేపల్లి. 9న మహంతం, నారాయణపూర్. 10న మొకన్ పల్లి, సిరన్ పల్లి 11న కమలాపూర్, లింగాపూర్. 12న అబ్బాపూర్ (బి) శాఖాపూర్. 13న మిట్టాపూర్, బినోల, ఖాదరబాద్. 16న మద్దేపల్లి, ఖండేపల్లి, నిజాంపూర్. 17న ఫతేనగర్, నాళేశ్వర్, అంకంపల్లి. 18న రాంపూర్, తుంగిని, 19న నవీపేట్, నాగేపూర్. 20న దర్యాపూర్, కోస్లి గ్రామాలలో సంబంధిత రెవెన్యూ గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యాలయం, రైతు వేదిక లలో నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు.

## నేటి నుండి గ్రామాల్లో భూభారతి రెవెన్యూ సదస్సులు

**సూర్య నిజాంసాగర్-**
నేటి నుండి గ్రామాల్లో భూభారతి రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నట్లు నిజాంసాగర్ తహసీల్దార్ బిక్షపతి, మహమ్మద్ నగర్ తహసీల్దార్ సవాయిసింగ్ లు సోమవారం తెలిపారు. నిజాంసాగర్ మండలంలో 3 వ తేదీనాడు వెలగనూర్,ఆరెపల్లి,4 న మంగుళూరు,నర్సింగరావుపల్లి5 న బంజపల్లి, అచ్చంపేట్, 6న అచ్చంపేట్, మాగి,9న బ్రాహ్మణపల్లి, జక్కాపూర్, 10 న బ్రాహ్మణపల్లి, గోర్గల్, 11న మల్లూర్,వడ్డేపల్లి, 12నమల్లూర్,వడ్డేపల్లి గ్రామాల్లో భూభారతి 2025 రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నట్లు తహసిల్దార్ బిక్షపతి తెలిపారు.

**మహమ్మద్ నగర్ మండలంలో**
3న సింగీతం,తెల్గాపూర్,4 న షేరా?న్ పల్లి,నర్సాపూర్, 5న శనివార్ పేట్, కోనంపల్లి, 6న రాఘవపల్లి,వెంగళంపల్లి, రంగాపూర్, 9,10 తేదీల్లో బూర్గుల్,తుంకిపల్లి,తుర్కపల్లి, 11న హసన్ పల్లి,నర్వ, 13న కొమలంచ,మగ్దుంపుర్, 16న గాలిపూర్, గున్కుల్ గ్రామాల్లో రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నట్లు తహసిల్దార్ సవాయిసింగ్ తెలిపారు. ఈ సదస్సులను ఆయా గ్రామాల్లోని గ్రామపంచాయతీల ఆవరణలో ఉదయం 10:00 నుండి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఈ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**సూర్య రెంజల్**



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మండలంలోని ప్రభుత్వ కార్యాలయంలో తెలంగాణ తల్లి విగ్రహాల వద్ద జెండా ఆవిష్కరణ చేపట్టారు. మండల కేంద్రంలో తాహసిల్దార్ కార్యాలయం వద్ద తాహసిల్దార్ శ్రవణ్ కుమార్, మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీడీవో వెంకటేష్ జాదవ్, ఆయా గ్రామపంచాయతీ కార్యాలయాల వద్ద పంచాయతీ కార్యదర్శులు, వివిధ కార్యాలయం వద్ద అధికారులు జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగాతెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం

### - జెండాను ఆవిష్కరించిన బిజెపి పట్టణ అధ్యక్షుడు అగల్ దివిటీ రాజేష్

**సూర్య ఎల్లారెడ్డి**
భారతీయ జనతా పార్టీ ఎల్లారెడ్డి శాఖ ఆధ్వర్యంలో సోమవారం ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోనీ స్థానిక గాంధీచౌక్ వద్ద భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షుడు అగల్ దివిటీ రాజేష్ జెండా ఆవిష్కరించారు ఈ ఆవిష్కరణ కార్యక్రమం లో రాష్ట్ర నాయకులు ,మర్రి కిషన్ బాల కిషన్ , మాజీ సర్పంచ్ బత్తిని దేవేందర్ .జిల్లా నాయకులు సాయిలు, పట్టణ అధ్యక్షులు రాజేష్, మండల అధ్యక్షులు నర్సింలు,జనరల్ సెక్రెటరీ నరేష్ ,బీజేవైఎం పట్టణ అధ్యక్షులు శంకర్, ఎస్సీ మోర్చ, పట్టణ అధ్యక్షులు అల్లం పండరి , బిజెపి మహిళా అధ్యక్షురాలు మ్యాథరి సుజాత, సీనియర్ నాయకులు కాశీనాథ్ , సత్యం, శివ,శ్రీనివాస్, గజానంద్, రమేష్, రాములు,వివిధ మోర్చల అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## వ్యక్తిపై ఆర్టీసీ డ్రైవర్ దాడి

**సూర్య-నవీపేట్**



బస్సు ఆపిన వ్యక్తిపై ఆర్టీసీ బస్సు డ్రైవర్ ఆగ్రహానికి లోనై దాడి చేసిన సంఘటన మండలంలోని యంచ గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది. బాధి తుడు ప్రవీణ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం భైంసా నుండి నిజామాబాద్ వైపు వెళ్తున్న ఆర్టీసీ బస్సు సోమవారం మధ్యాహ్నం యంచ గ్రామానికి రాగా అక్కడే భార్యా పిల్లలతో వేచి ఉన్న ప్రవీణ్ కుమార్ బస్సులో భార్యా పిల్లలను ఎక్కించాడు. అంతలోనే మరో నలుగురు ప్రయాణికులు పరుగెత్తుకొని వస్తుండడంతో బస్సు వెనుక వైపు కొట్టిన ఆపకుండా వెళ్లడంతో తన బైకు తీసుకొని కొద్ది దూరంలో బస్సును ఆపడంతో ఆగ్రహానికి లోనైనా బస్సు డ్రైవర్ శ్రీధర్ క్రిందకు దిగి నువ్వేమైనా హీరోవి అనుకున్నావా అంటూ దుర్భాషలాడుతూ ముఖంపై, ముక్కుపై బలంగా దాడి చేయడంతో రక్తస్రావం అయింది. వెంటనే పోలీసులకు సమాచారం అందించి బస్సును పోలీస్ స్టేషన్ కు తీసుకువెళ్లారు. బస్సులో కేవలం పది పదిహేను మంది ప్రయాణికులు మాత్రమే ప్రయాణిస్తుండడంతో తమ గ్రామస్తులు బస్సు కోసం పరిగెత్తుకొని వస్తున్నారని గమనించి బస్సును బైక్ పై వెళ్లి ఆపగా బస్సు డ్రైవర్ శ్రీధర్ ఆవేశంగా బస్సు దిగి దుర్భాషలాడడమే గాక పిడిగుద్దులతో రౌడీలాగా దాడి చేశాడని అతనిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు జరగకుండా ఆర్టీసీ సిబ్బంది వ్యవహరించేలా ఆర్టీసీ ఉన్నత అధికారులు సైతం చర్యలు తీసుకోవాలని కోరారు.

## లబ్ధిదారులకు మంజూరైన ఇండ్ల పత్రాల అందజేత

**సూర్య రెంజల్**
కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్నటువంటి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టుకునే, లబ్ధిదారులకు పట్టాలను పంపిణీ చేసినట్లు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మోబిన్ ఖాన్ తెలిపారు.మండలంలోని నీలా తాడిబిలోలీ, సాటపూర్, కందకుర్తి, రెంజల్ గ్రామాలలో లబ్ధిదారులకు ప్రభుత్వం మంజూరు చేసినటువంటి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పట్టాలను అందజేశారు. నిరుపేదల సొంతింటి కళా నిర్మాణం ఇందిరమ్మ ఇండ్ల తో సాధ్యమవుతుందని, కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతుందని నమ్మకంతో ప్రజలు ప్రభుత్వాన్ని గెలిపించారన్నారు. గత ఉమ్మడి రాష్ట్రంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వ ఆయాంలోనే ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం చేపట్టుకునేందుకు నిధులు మంజూరు చేసిందని నిరుపేదలైనటువంటి లబ్ధిదారులు కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి వెంకటేష్ జాదవ్, ఎంపీఓ రఫీ హైమద్,గ్రామ కార్యదర్శులు రాజేందర్రావు, సాయిలు, మహబూబ్ ఆలీ, రాఘవేందర్, నవీన ,కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షుడు సాయ రెడ్డి, కాంగ్రెస్ యూత్ డివిజన్ అధ్యక్షులు, మండల అధ్యక్షులు కార్తిక్ యాదవ్, గైని కిరణ్, కిషన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎంఎల్ రాజు, మాజీ సర్పంచ్ జావిదోద్దీన్, ఏఎంసి ఉపాధ్యక్షుడు ధనుంజయ్, కాంగ్రెస్ సీనియర్ జిల్లా నాయకులు సాయిబాబా గౌడ్, గంగా కృష్ణ, కాంగ్రెస్ నాయకులు గయసుద్దీన్, సాయిలు, శ్రీనివాస్, లక్ష్మణ్, పోచయ్య, వెంకట్, పురా?న్, వెంకట్, సిరాజ్, అనిల్, సాయ గౌడ్, కుదూస్, సద్దాం, నాయకులు కార్యకర్తలు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



## పేకాట రాయుళ్లు అరెస్టు

### - ఎస్సై బొజ్జ మహేష్

**సూర్య ఎల్లారెడ్డి,**
ఎల్లారెడ్డి మండలం లోని శివనగర్ గ్రామ శివారులోని చాపల దుకాణం పక్కన నలుగురు వ్యక్తులు పేకాటఆడుతున్నా రని విశ్వసనీయ సమాచారం మేరకు సోమవారం ఉదయం 6 గంటలకు ఎల్లారెడ్డి ఎస్సై బొజ్జ మహేష్ పోలీసు సిబ్బందితో కలిసి అక్కడికి వెళ్లి వారినిపట్టుకున్నారు.వారి వద్ద నుండి 5,400/-రూపాయలు,3 టి వి ఎస్ ఎక్స్ ఎల్ ద్విచక్ర వాహనాలు,4 మొబైల్ ఫోన్లు స్వాధీన పరచుకొని వారిని అరెస్టు చేసినట్లు ఎల్లారెడ్డి ఎస్సై బొజ్జ మహేష్ తెలిపారు.

## పిడిఎస్ బియ్యం పట్టివేత

### - టాటా ఎసి వాహనం సీజ్ - ఎస్సై బొజ్జ మహేష్

**సూర్య ఎల్లారెడ్డి**




ఆదివారం రాత్రి ఎస్సై బొజ్జ మహేష్ సిబ్బందితో పెట్రోలింగ్ నిర్వహి స్తుండగా తెల్లవారుజామున సమయం 3.00 గంటలకు ఎల్లారెడ్డి మండలం లోని ,మల్లయ్య పల్లి గ్రామ శివారులో అనుమా నాస్పదంగా ఒక టాటా ఏసి వాహనం లో కనిపించింది అ టాటా ఏస్ వాహనాన్ని పోలీసులు ఆపి తనిఖీలు నిర్వహించగా అందులో 13 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం తీసుకెళ్తున్నట్లుగా బయటపడింది. అట్టి వాహనాన్ని సీజ్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించి వ్యక్తిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేయనున్నట్లు ఎల్లారెడ్డి ఎస్సై బొజ్జ మహేష్ తెలిపినారు.



## ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

**సూర్య బాల్కొండ**
బాల్కొండ పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాష్ట్ర అవతరణ దినోత్సవ సంబరాలు ఘనంగా జరుపబడింది ఈ కార్యక్ర మంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సంజీవ్ గౌడ్,మండల మైనారిటీ అధ్యక్షుడు షేక్ జావిద్,యూనిస్,సంతోష్ గౌడ్, రియాజ్,పద్మారావు, ఆరెపల్లి గంగాధర్, మజార్,పురుషోత్తం,గోపు ఉషన్న,మహమ్మద్ అన్వర్,నవీన్ కుమార్, కాంగ్రెస్ మండల యూత్ ఉపాధ్యక్షుడు వివేక్ విక్కీ,సాయన్న కుందారపు శ్రీనివాస్, ఇంతియాజ్ తదితరులు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## రేషన్ దుకాణల వద్ద సందడి

**సూర్య- బాన్సువాడరూరల్.**



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాంగ ప్రవేశపెట్టిన మూడు నెలల రేషన్ బియ్యం పట్ల పేద ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఒకేసారి మూడు నెలల రేషన్ బియ్యం పంపిణీ చేస్తున్నడంతో రేషన్ షాపుల వద్ద సందడి నెలకొంది. బాన్సువాడ మండలంలో మూడు నెలల రేషన్ బియ్యం పంపిణీ సోమవారం ప్రారంభమైంది. వర్షాకాలంలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు మూడు నెలల రేషన్ బియ్యాన్ని ఒకేసారి పంపిణీ కార్యక్రమం చేపట్టారు. కాగా రేషన్ తీసుకోవడానికి లబ్ధిదారులకు ఇబ్బందులు తప్పడం లేదు. ఒక్కో లబ్దిదారు మూడు నెలల బియ్యం తీసుకోవడానికి ఎక్కువ సమయం తీసుకోవాల్సి వస్తుంది. మూడు నెలలకు సంబంధించి బయోమెట్రిక్ విధానంలో కొన్ని రేషన్ షాపుల్లో మూడుసార్లు, మరికొన్ని రేషన్ షాపుల్లో ఆరుసార్లు వేలిముద్రలు పెట్టాల్సి రావడంతో లబ్ధిదారులు సుమారు 15 నుంచి 20 నిమిషాలు వేసి ఉండాల్సి రావడంతో అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ ఒకేసారి మూడు నెలల రేషన్ బియ్యం పంపిణీతో పేద ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# నాగిరెడ్డి పేట్ లో ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

## - ప్రభుత్వ, ప్రైవేట్, కార్యాలయాల్లో, విద్యాసంస్థల్లో జాతీయ జెండా ఆవిష్కరణ

**సూర్య,నాగిరెడ్డి పేట్**

నాగిరెడ్డి పేట్ మండలంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను మండల ప్రజలు, అధికారులు సోమవారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని ఆయా ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల వద్ద, గ్రామ పంచాయతీల వద్ద, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణాలు త్యాగం చేసిన అమరవీరులను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు తెలంగాణ రాష్ట్ర



ప్రజలంతా మొక్కుముడిగా చేసిన పోరాట ఫలితమే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటైందని మండల ప్రజలు, నాయకులు తెలిపారు. రాష్ట్ర అవతరణ దినోత్సవ సంబరాలను మండలంలోని గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసిల్దార్ శ్రీనివాస్ రావు, ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీడీవో ప్రభాకర్ చారి, పోలీస్ స్టేషన్ వద్ద ఎస్ఐ మల్లారెడ్డి, వ్యవసాయ కార్యాలయం వద్ద వ్యవసాయ అధికారి సాయి కిరణ్ లు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి డీఎల్పీవో సురేందర్, వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు, ఆయా పార్టీల నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.



# వాడవాడలా జండా ఆవిష్కరణ

# తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం

## - అమరవీరులకు నివాళులర్పించిన మాజీ కౌన్సిలర్ కన్నయ్య

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

46 అవార్డులో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా మాజీ కౌన్సిలర్ కన్నయ్య ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అనంతరం అమరవీరుల స్తూపం వద్ద ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ కన్నయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యమని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో మాజీ మంత్రి ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ కామారెడ్డి జిల్లా రోల్ మోడల్ గా అభివృద్ధి చేస్తున్నారని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. రాబోయే రోజుల్లో మరింత అభివృద్ధి జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# జాతీయ జెండాను ఆవిష్కరించిన ఎమ్మార్వో

**సూర్య రాజంపేట**

రాష్ట్ర ఆవిర్భవ దినోత్సవాన్ని పురస్కరించుకొని రాజంపేట తహశీల్దార్ జానకి జాతీయ జెండాను  ఆవిష్కరించారు. అనంతరం ప్రత్యేక తెలంగాణ సాధనలో ప్రాణత్యాగాలు చేసిన అమరవీరుల బలిదానాన్ని స్మరించుకుంటూ పుష్పాంజలి అర్పించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఎన్నో సంవత్సరాల పాటు జరిగిన ఉద్యమం, ప్రజల అనేక త్యాగాల ఫలితంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని పేర్కొన్నారు. అమరవీరుల త్యాగాలను తరాలు గుర్తుంచుకోవాల్సిన అవసరం ఉందని, వారి ఆశయాలను సాకారం చేయడమే మన నిజమైన గౌరవప్రదమైన కర్తవ్యమని తెలిపారు. ప్రతి ఒక్కరూ రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములవ్వాలని పిలుపునిచ్చారు.

# బ్రాహ్మణపల్లి లో ఘనంగా బోనాల ఉత్సవాలు

**సూర్య నిజాంసాగర్**

మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో ఆదివారం రాత్రి బోనాల పండుగ ఉత్సవాలు ఘనంగా జరిగాయి.గ్రామంలోని మహిళలు బోనాలను తల పై ఎత్తుకొని గ్రామ దేవతల ఆలయాల వద్దకు వెళ్లి భక్తి శ్రద్ధలతో గ్రామదేవతలకు  బోనాలు సమర్పించుకున్నారు.ఈ ఉత్సవాల్లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున్ పాల్గొని బోనం ఎత్తుకుని గ్రామ దేవతలకు సమర్పించుకున్నారు.ఆలయాల వద్ద ఆయనప్రత్యేక పూజలు చేశారు.బోనాల పండగ సందర్భంగా గ్రామంలో ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది. సంప్రదాయ మేళతాళాలు, కోలాటాల మధ్య మహిళలు రంగురంగుల దుస్తుల్లో అమ్మవారికి బోనాలు సమర్పించుకున్నారు. ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ఆలయాల వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, గ్రామస్తులు,నాయకులు,యువత,మహిళలు, పాల్గొన్నారు.

# మండల వ్యాప్తంగా ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

**సూర్య,బీర్కూర్**



బీర్కూర్ మండల కేంద్రంలో రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని తహసిల్దార్ కార్యాలయం, మండల పరిషత్ కార్యాలయం మరియు వివిధ కార్యాలయాలలో రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో మహబూబ్ జెండాను ఆవిష్కరించారు. తెలంగాణ రాష్ట్ర%శీ% ఆకాంక్ష అనుగుణంగా ఎందరో వీరులు చేసిన పోరాట వల్ల తెలంగాణ ఏర్పడిందని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకుంటున్నామని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల పరిషత్ అధ్యక్షులు తిలకేశ్వరి రఘు, మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు యామరాములు, బస్వరాజ్, పంచాయతీ కార్యదర్శులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మండల వ్యాప్తంగా తెలంగాణ ఆవిర్భావ వేడుకలు

**సూర్య- నవీపేట్**

తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 11 సంవత్సరాలు దాటి 12 సంవత్సరాల్లోకి అడుగుతున్న సందర్భంగా మండల వ్యాప్తంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో వెంకటరమణ, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో నాగనాథ్ తో పాటు వివిధ ప్రభుత్వ కార్యాలయాలలో అధికారులతో పాటు రాజకీయ నాయకులు జాతీయ జెండాను ఎగురవేసి తెలంగాణ విశిష్టతను వివరించారు. అలాగే గ్రామపంచాయతీ కార్యాలయాల్లో పంచాయతీ కార్యదర్శులు జండా ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాహాసిల్దార్ రంజిత్ కుమార్, రెవిన్యూ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, ఏపిఎం భూమేశ్వర్ గౌడ్ పాల్గొన్నారు.

# పాఠ్య పుస్తకాలు పంపిణీ చేసిన ఎంఈఓ

**సూర్య నిజాంసాగర్**

మండల విద్యా వనరుల కేంద్రంలో 2025- 26 విద్యా సంవత్సరానికి గాను సోమవారం నాడు పాఠ్యపుస్త కాలను మండల విద్యాశాఖ అధికారి వై.తిరుపతిరెడ్డి పాఠశాలల  ప్రధానోపాధ్యాయులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఈ విద్యా సంవత్సరంలో పాఠశాలల ప్రారంభానికి ముందుగానే పాఠ్యపుస్త కాలను పాఠశాలలకు చేరవేయాలని ఉద్దేశంతో ముందుగానే పాఠ్య పుస్తకాలను పంపిణీ చేయడం జరిగింది అన్నారు.విద్యార్థులకు రెండు జతల యూనిఫామ్ లను కూడా పంపించడం జరుగుతుందన్నారు.యూనిఫారాలు ఇప్పటివరకు 80% కుట్టడం పూర్తయిందని ఆయన తెలిపారు. మండలానికి మొదటి పార్ట్ పాఠ్యపుస్తకాలు 86% రావడం జరిగిందని ఆయన తెలిపారు.పాఠశాలకు లైబ్రరీ పుస్తకాలను కూడా ప్రభుత్వం పంపించేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో అచ్చంపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటరామిరెడ్డి. నిజాంసాగర్ ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశం, లతోపాటు వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, సి ఆర్ పి బి. శ్రీధర్ కుమార్, ఎం.వరలక్ష్మి, పి.నర్సింలు,ఎం ఐ ఎస్ కోఆర్డినేటర్ రాజు, కంప్యూటర్ ఆపరేటర్ అనిల్, ఐఇఆర్పిలు గైని చిన్న సాయిలు, సునీల్ కుమార్, మెసెంజర్ పంచాక్షరి తదితరులు పాల్గొన్నారు.

# సంఘీభావం తెలిపిన బిజెపి

**సూర్య- నవీపేట్**



నిరుపేదలమైన మేము అర్హత కలిగి ఉన్న మాకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయలేదని డిమాండ్ చేస్తూ గత రెండు రోజులుగా తెలంగాణ తల్లి విగ్రహం వద్ద నిరాహార దీక్ష చేపట్టిన దర్యాపూర్ గ్రామా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీకి చెందిన అర్హులైన నిరుపేదలకు ఇండ్ల మంజూరులో జరిగిన అన్యాయానికి నిరసనగా రిలే నిరాహార దీక్ష చేస్తున్నటువంటి వారి దీక్ష శిబిరాన్ని సందర్శించి భారతీయ జనతా పార్టీ తరపున పూర్తి మద్దతు ప్రకటించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా బిజెపి మండల ప్రధాన కార్యదర్శి మంత్రి రాజేందర్ గౌడ్ మాట్లాడుతూ.. ఇండ్ల మంజూరులో నిరుపేదలకు కాంగ్రెస్ పార్టీ తీవ్ర అన్యాయం చేసింది. అర్హులకు కాకుండా కేవలం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఇండ్ల మంజూరు చేయడం జరిగిందని. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి స్పందించి నిరుపేదలైనటువంటి వ్యక్తులకు కచ్చితంగా ఇల్లు మంజూరు చేయాలని వారి యొక్క బాధలను అర్థం చేసుకోవాలని భారతీయ జనతా పార్టీ తరపున కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పుట్ట శ్రీనివాస్ గౌడ్, బందెల ఆనంద్, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు పిల్లి శ్రీకాంత్, మాజీ ఎంపీటీసీ మైసరాధ, పండ్ల శ్రీనివాస్, గంగాధర్ యాదవ్, గుంజ రాజు, చింటూ, వీరేందర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేత

**సూర్య రెంజిల్**




మండలంలోని బాగేపల్లి గ్రామంలో ఇటీవల పదవ తరగతి ఇంటర్మీడియట్లో ప్రతిభ కనబరిచి విద్యార్థులకు మాతృదేవోభవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బహుమతులను అందజేశారు. సోమవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని మాతృదేవోభవ ఫౌండేషన్ నిర్వాకులు మాజీ సర్పంచ్ పాములు సాయిలు విద్యార్థులకు బహుమతులను అందజేశారు. పదవ తరగతిలో పి శివ చరణ్ 570 /600,పి నిఖిల్ 564/600  ఎస్ అశ్విత 541/600 మార్కులు,అక్షయ 990/ 1000 %జూ% సాయి చరణ్ 986/1000 పి.సిరిచందన కు 790/1000 మార్కులు సంపాదించి నటువంటి వారికి సన్మానాలు చేసి మిగతా విద్యార్థులకు కూడా కన్సాలిడేట బహుమతులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్, గ్రామ పెద్దలు, విద్యార్థులు తల్లిదండ్రులు, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

# ఇందిరమ్మ కమిటీలో అఖిలపక్షాన్ని చేర్చాలి

**సూర్య-నవీపేట్:**

మండల కేంద్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ ఆధ్వర్యంలో రెండోరోజు రిలే నిరాహార దీక్షకు సిపిఎం పార్టీ సంపూర్ణ మద్దతు ఇచ్చి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి నాయక్ వాడి శ్రీనివాస్ మాట్లాడుతూ. ఇందిరమ్మ కమిటీల నిర్వహణలో పూర్తిస్థాయి లోపం ఉందని విమర్శించారు. మండల కేంద్రంలో 6 వందల మంది నిరుపేదలను గుర్తించి వంద మందికి మంజూరు పత్రాలు ఎలా ఇస్తారని ప్రశ్నించారు. ఇప్పటికైనా అనర్హులను పక్కన పెట్టి నిజమైన అర్హులను గుర్తించి, ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అర్హులను గుర్తించి ఎంపిక చేస్తామని చెప్పినప్పటికీ, స్థానిక కాంగ్రెస్ నాయకులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు కేవలం కాంగ్రెస్ కార్యకర్తలనే లబ్ధిదారులుగా ఎంపిక చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇందిరమ్మ కమిటీల్లో అఖిలపక్ష పార్టీలను చేర్చకుండా కేవలం కాంగ్రెస్ పార్టీ వాళ్ళే ఉండడం వల్ల అర్హులకు అన్యాయం జరుగుతుందని అన్నారు. దీని వల్ల ప్రభుత్వ ప్రతిష్ట దిగజారుతుందని ఎమ్మెల్యేల దృష్టి కూడా వెళ్లకుండా చేస్తున్నారని అన్నారు.

